క్లుప్తంగా

జేవీవీ జిల్లా అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి



మిర్యాలగూడ టౌన్ : జన విజ్ఞాన వేదిక(జేవీవీ) నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నల్లగొండలోని ఆల్ఫా జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జేవీవీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు వరప్రసాద్, వెంకటరమణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అమరయ్య, కోల శ్రీనివాస్, పాదూరి రమణారెడ్డిలతో పాటు జిల్లా, రాష్ట్ర నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు సన్మానం

మిర్యాలగూడ : గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సోమవారం అవార్డులు, పురస్కారాలు అందించి సన్మానించనున్నట్లు ఎంఈఓ బాలాజీనాయక్ ఆదివారం తెలిపారు. స్థానిక విద్యానగర్‌లోని క్లియో క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్, డీఈఓ బొల్లారం భిక్షపతిలు హాజరవుతున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో 33కేవీ ఇంటర్‌లింకింగ్ లేన్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ అబ్దుల్లా హబీబ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు దామరచర్ల మండల పరిధిలోని ఆయా అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయిన తరువాత ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, చారి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన కుర్ర కృష్ణకాంత్‌నాయక్‌ను ఆదివారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వేములపల్లి(మాడుగులపల్లి) : నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 14మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ.5లక్షల విలువైన చెక్కులను ఆదివారం కన్నెకల్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, అనిల్‌రెడ్డి, శంకర్, యాదయ్య, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, మోహన్, కార్తీక్, చారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం కొండమల్లేపల్లి మండలంలోనిలచిన్నఅడిశర్లపల్లి గ్రామ పరిధి పెండ్లిపాకలలో చోటు చేసుకుంది. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. డిండి మండలం ఎర్రారం గ్రామపంచాయతీ పరిధిలోని పోల్యానాయక్‌తండాకు చెందిన రమావత్ థావ్యా(45) హైదరాబాద్‌లో కూలీ పనులు చేస్తూ భార్యతో కలిసి నివసిస్తున్నాడు. ఆదివారం తన సొంత గ్రామానికి వెళ్లే క్రమంలో కొండమల్లేపల్లికి చేరుకోగా చీకటి కావడంతో పీఏపల్లి మండలం మునావత్‌తండాకు చెందిన తన బావ మునావత్ శంకర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. దీంతో శంకర్ కొండమల్లేపల్లికి రాగా ఇరువురు కలిసి మునావత్‌తండాకు స్కూటీపై వెళ్తుండగా మార్గమధ్యలో నాగార్జునసాగర్ నుంచి వేగంగా వస్తున్న కారు చిన్నఅడిశర్లపల్లి పరిధిలోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద స్కూటీని ఢీకొట్టింది. దీంతో స్కూటీపై ఉన్న శంకర్, థావ్యాలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108లో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా థావ్యా మార్గమధ్యలోనే మృతి చెందగా తీవ్ర గాయాలైన శంకర్‌కు చికిత్స అందిస్తున్నారు. మృతుడికి భార్య కంసా, ముగ్గురు కుమారులు ఉన్నారు. కాగా ఈ ఘటనకు సంబంధించి తమకు ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

‘క్రమబద్ధీకరణ’కు స్పందన కరువు

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై క్షేత్ర స్థాయిలో సర్వే
- అధికారులకు సహకరించని దరఖాస్తుదారులు
- ప్రస్తుతం 14,384 గాను వేయి దరఖాస్తులు పరిశీలన



సర్వే చేస్తున్న మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, అధికారులు

మిర్యాలగూడ టౌన్ : అనాధికార ప్లాట్లు, అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణకు(ఎల్ఆర్ఎస్) పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం గడువు విధించింది. అయితే అదే స్థాయిలో అధికారులు హడావుడి చేస్తుండగా దరఖాస్తుదారుల్లో మాత్రం ఆసక్తి కనబడటం లేదు. లబ్ధిదారులకు సమాచారం ఇచ్చినా..ఆశించిన స్థాయిలో స్పందన కరువైంది. లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)దరఖాస్తులపై సర్వే చేసేందుకు మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి దరఖాస్తులు, స్థలాలను పరిశీలించి వివరాలన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం దరఖాస్తులు చేసుకున్న వారిలో కొంత మంది స్పందిస్తుండగా మరి కొంత మంది తాము చాలా దూరంలో ఉన్నామంటూ అధికారులకు సమాధానం చెబుతున్నారని పేర్కొంటున్నారు.

మున్సిపాలిటీలో 14,384 దరఖాస్తులు

మిర్యాలగూడ మున్సిపాలిటీలో 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు స్వీకరించారు. 2020 అక్టోబరు 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో వివరాలను రూ.వేయి చెల్లించి నమోదు చేయించుకున్నారు. ఆ సమయంలో మున్సిపాలిటీకి ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం 14 వేల 384 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. లేఅవుట్ క్రమబద్ధీకరణ దరఖాస్తులు చేసుకున్న వారికి మున్సిపల్ శాఖ సవరణకు అవకావం కల్పించింది. అవసరమైన పత్రాలను అప్‌లోడు చేయడానికి చేసుకునే వీలుతో పాటు సేల్ డీడీ, ఈసీ, మార్కెట్ ధర ధ్రువీకరణ పత్రాలు, లే అవుట్ నక్ష వంటి డాక్యుమెంట్లు జోడించుకునే అవకాశం కల్పించింది. దరఖాస్తుదారులకు వచ్చే ఓటీపీ ఆధారంగా వీటిని పొందుపరుచుకునేందుకు అవకాశం ఉంది.

పరిశీలనకు మూడు శాఖలు

అక్రమాలకు తావు లేకుండా మూడు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పయనం అవుతున్నారు. దరఖాస్తులను పరిశీలించేంది మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులే ప్రధాన కీలకం. పట్టాభూమిలో ఉన్న ప్లాట్లను మాత్రమే క్రమబద్ధీకరిస్తున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూమి పక్కనే పట్టాభూముల సర్వే నంబర్లు ఉండటంతో అవకతవకలు, అక్రమాలు జరిగే అవకాశం ఉన్నందున మూడు శాఖల అధికారులు ప్రత్యేక నిఘాను ఉంచారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో 20ఫీట్ల రోడ్డు ఉంటే అటూ, ఇటూ 5 ఫీట్ల చొప్పున యాజమానుల ప్లాట్ల నుంచి 30ఫీట్ల రోడ్లు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్నా, ఖాళీ స్థలాలు ఉన్నా 30 ఫీట్ల రోడ్లు ఉన్నట్లే. 140 దరఖాస్తులు ఇరిగేషన్‌కు సంబంధించినవి కాగా 150 వరకు దరఖాస్తులు రెవెన్యూకు సంబంధించినవి కాగా 110 వరకు టౌన్‌ప్లానింగ్‌కు సంబంధించిన వాటిని సర్వే చేయనున్నారు. ఇప్పటి వరకు వేయి దరఖాస్తులను పరిశీలించి 768మందికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించి అప్రూవల్ చేశారు. అయితే ఎల్-1లో కొలతలు. భూమి పరిశీలిన ఉంటుందని, ఆ తరువాత ఎల్-2లో భూముల డాక్యుమెంట్లు, ఫీజులు ఎంత అనేది నిర్ణయించనున్నారు. ఫైనల్‌గా క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించిన తరువాత ఎల్-3లో డాక్యుమెంట్లు విచారణ తరువాత అప్రూవల్ చేయనున్నారు. ఈ విషయంపై అన్ని ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.

ఫోన్ చేసినా స్పందించడం లేదు



ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సర్వే ప్రారంభించాం. ఇప్పటికే క్షేత్రస్థాయిలోకి వెళ్లి స్థలాలను పక్కాగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేస్తూ దరఖాస్తుదారులు లు ఆందోళన చెందకుండా అవగాహన కల్పిస్తున్నాం. పట్టా భూముల్లోని భూములను మాత్రమే ఆన్‌లైన్ చేస్తున్నాం. అయితే కొంత మందికి తాము ఫోన్లు చేసినప్పటికీ వారి నుంచి స్పందన లేదు. అయినా పదే పదే ఫోన్లు చేస్తున్నాం.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

నష్టపోయిన బాధితులను ఆదుకుంటాం



బాధితురాలితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్

వేములపల్లి : ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకుంటామని సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ అన్నారు. మండలంలోని ఆమనగల్లు గ్రామాన్ని ఆయన సందర్శించి వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధితులు మట్టయ్య, జ్యోతి, లచ్చమ్మల కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గ్రామంలో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి నష్టపోయిన వారి వివరాలను ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన పరిహారాన్ని బాధితులకు అందజేసి ఆదుకుంటామన్నారు. ఆయన వెంట డీటీ కోటేశ్వరి, ఆర్ఐ స్పందన ఉన్నారు.

వర్షాలకు కూలిన ఇళ్లు



కూలిన ఇల్లును పరిశీలిస్తున్న అధికారులు

త్రిపురారం : కొన్ని రోజుల నుంచి వర్షాలు కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లు కూలిపోయాయయి. మండలంలోని బాబాసాయిపేటలో చిత్తలూరి ధనమ్మ, సత్యానారాయణ పుర ంలో గోరేటి రాములు, లచ్చాతండలో దనావత్ హనుమా, కామరెడ్డి గూడెంలో రెమడాల రాములుకు చెందిన ఇళ్లు కూలిపోయాయి. దీంతో ఆదివారం పంచాయతీ, రెవెన్యూ అధికారులు కూలిపోయిన ఇళ్లను పరిశీలించి పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని చాటిన రఫి

మిర్యాలగూడ : వినాయక చవితి ఉత్సవాల్లో దామరచర్ల మండల బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు రఫి మత సామరస్యాన్ని చాటారు. దామరచర్ల గ్రామంలోని పీర్లచావిడి ఏరియాలో ఫ్రెండ్స్ యూత్ కమిటీకి ఏడు అడుగుల వినాయక విగ్రహానికి రూ.12వేలు అందజేశారు. అదేవిధంగా ఎరనాం కాలనీ వారికి రూ.10వేలతో అన్నదానం చేశారు. వినాయక మండపాల కమిటీల వారికి దాతగా మొత్తం రూ.50వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా రఫీని పలువురు అభినందించారు.



రఫిని సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

స్థానికులకు ఉపాధి కల్పించాలని ధర్నా



పెన్నా సిమెంట్ పరిశ్రమ ఎదుట ధర్నా చేస్తున్న స్థానికులు

మిర్యాలగూడ: స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ దామరచర్ల మండలంలోని పెన్నా సిమెంట్స్ పరిశ్రమ ఎదుట ఆదివారం స్థానికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పరిశ్రమ నిర్మాణం కోసం తాము భూములు త్యాగం చేశామని, అయినప్పటికీ యాజమాన్యం స్థానికులకు ఉపాధి కల్పించకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఉద్యోగాలు ఇస్తోందన్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశ్రమ వద్దకు వచ్చి స్థానికులతో మాట్లాడి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి పరిశ్రమంలో స్థానికులకు ఉపాధి కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్, స్థానికులు సైదా, కాలునాయక్, జేత్యా, నాగేశ్వర్‌రావు, రమేష్, చలపతి, శంకర్ తదితరులు ఉన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

మిర్యాలగూడ : వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండపాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆయన సతీమణి బత్తుల మాధవితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ పర్యావరణాన్ని కాపాడుకునేలా ఉండాలని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలి

ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకోని పర్యావరణాన్ని కాపాడుకుందామని కస్తూరి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ సౌజన్యంతో మట్టి విగ్రహాలను ఆయన భక్తులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీను, హరియాదవ్, వెంకటేష్, పరమేష్, శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరనారాయణ, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, కృష్ణ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. జూనూతుల గ్రామంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి సుమతి దంపతులు వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంచర్ల జగదీశ్వర్‌రెడ్డి , జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల వ్యాప్తంగా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలను మండపాల్లో నిలిపి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని చింతామని గణపతి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలు గ్రామాల్లో మండపాల ముందు నృత్యాలు, కోలాటాలు, భజనలో యువత సందడి చేశారు.

హాలియా : సాగర్ నియోజకర్గంలోని అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో గణనాథులు కొలువుదీరారు. వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



మిర్యాలగూడ : వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



హాలియా : 2వ వార్డులో గణేశ్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

పెద్దవూర : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో వాడ వాడలా గణనాథులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. మండల కేంద్రంలోని శాంతినికేతన్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో విద్యార్థులు గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలో పాటు మండలంలోని గ్రామాల్లో శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామాల్లోని వీధుల్లో దేవాలయాలు గణనాథులను నెలకొల్పి పూజలు చేశారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద ఎస్సై యాదయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గణేష్ నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడ వాడలో మండపాలను ఏర్పాటు చేసి వినాయకుడిని విగ్రహాలను నెలకోల్పారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వాడవాడలా మండపాలను సిద్ధం చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. ఉత్సవ కమిటీ సభ్యులు గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు జరిపారు.



పెద్దఅడిశర్లపల్లి : గాంధీ బజారులో..

దేవరకొండ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయక చవితి పర్వదిన వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. దేవరకొండ పట్టణంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి పూజలు చేశారు. దేవరకొండ సీఐ నర్సింహులు పట్టణంలోని ఆయా కాలనీల్లో గల మండపాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి వారికి పలు సూచనలిచ్చారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో శనివారం వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వాడవాడల గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులోని వాసవీ మాత ఆలయంలో, చౌరస్తాలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వరఅయ్యప్పస్వామి దేవాలయంలో గణనాథులను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ధనుంజయ్య, కార్యదర్శి నరేందర్, కోశాధికారి శ్రీనివాస్, వెంకటేశ్‌యాదవ్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, అశోక్, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమాలపై విశ్వాసం కల్పించాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : కమ్యూనిస్టు ఉద్యమాలపై ప్రజలకు విశ్వాసం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని చిల్లాపురం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ పోరాటాల నిర్మాణానికి మహాసభ ఉపయోగపడుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, రామ్మూర్తి, నంద్యాల వేణుగోపాల్‌రెడ్డి, గోవింద రెడ్డి, జాను, గోపి, చిల్లాపురం గ్రామ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆశీర్వాదం పాల్గొన్నారు.

చెడు అలవాట్లతో జీవితాలను ఆగం చేసుకోవద్దు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వై ప్రసాద్

త్రిపురారం : యువత చెడు అలవాట్లకు బానిసై చక్కటి భవిష్యత్ జీవితాలను నాశనం చేసుకోవద్దని త్రిపురారం ఎస్ఐ వై ప్రసాద్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దురాలవాట్లు, అక్రమ రవాణ వల్ల కలిగే దుష్ప్రయోజనాలు అరికట్టడంలో యువత యొక్క పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వై ప్రసాద్ మాట్లాడారు. ఏదైనా జరిగితే నిర్వాహకులతే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి : వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అజ్మాపురం గ్రామంలో వర్షానికి పంట నష్టపోయిన రైతుల పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధనయ్య, దుర్గయ్య, కాశయ్య, ముత్యాలు తదితరులున్నారు.

విద్యాకమిషన్ చైర్మన్‌గా మురళి నియామకం హర్షణీయం



మాట్లాడుతున్న దశరథనాయక్

మిర్యాలగూడ టౌన్ : విద్యావ్యవస్థపై పట్టు ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళిని విద్యాకమిషన్ చైర్మన్‌గా నియమించడం హర్షణీమని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన బంజారా ఉద్యోగుల సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గతంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ముఖ్య సలహాదారుడి పనిచేశారని, ఆ రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. మురళిని విద్యా కమిషన్ చైర్మన్‌గా నియమించడంపై సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్, శ్రీను, లాలు, లక్ష్మణ్, సీతారాం, మక్ల, బాలాజీ, సుశీల, దేవి, శ్రీదేవి తదితరులున్నారు.

మహేశ్‌కుమార్‌గౌడ్ నియామకంపై హర్షం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ నియామకంపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేసి మాట్లాడారు. ఎన్ఎస్‌యూఐ నుంచి పీసీసీ అధ్యక్షుడిగా ఎదిగిన మహేశ్‌కుమార్ గౌడ్ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, నరసింహారావు, ముదిరెడ్డి నర్సిరెడ్డి, శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, తమ్మడబోయిన అర్జున్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఆవుల బక్కరెడ్డి, మాలికాంతారెడ్డి, గాజుల శ్రీనివాస్, రావు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకులంలో వైద్యశిబిరం



విద్యార్థులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నాగార్జునసాగర్ : స్థానిక మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ఆదివారం ప్రారంభించారు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి డాక్టర్లు, ఫార్మసిస్టులుగా స్థిరపడిన వారే క్యాంపులో ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు మెడిసిన్ కూడా ఇచ్చారు. ఐదో తరగతి నుంచి డిగ్రీ వరకు దాదాపుగా 1400 మంది విద్యార్థులు ఉండగా వీరందరికీ పరీక్షలు నిర్వహించడంతో పాటు 10వతరగతి విద్యార్థులకు రక్తపరీక్షలు చేసిన గ్రూప్‌ను గుర్తించి కార్డులు కూడా ఇచ్చారు. సోమవారం కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, ప్రిన్సిపాల్ రాజశేఖర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నన్నూరి బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన బ్రిడ్జికి మరమ్మతులు

మిర్యాలగూడ : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని తక్కెళ్లపాడులోని పాలేరు వాగు వంతెన కొట్టుకపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఆదివారం మరమ్మతు పనులను అధికారులు ప్రారంభించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వంతెన కొట్టుకపోవడంతో సుమారు 50 ఎకరాల మేరా పంట నష్టం వాటిల్లింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు యుద్ధప్రాతిపదికన వంతెన నిర్మాణ పనులు చేపట్టడంపై రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మరమ్మతులు చేస్తున్న అధికారులు

వారోత్సవాలను జయప్రదం చేయాలి

దేవరకొండ : ఈనెల 11నుండి 17వరకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన సీపీఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. డిండి నుండి ప్రారంభమయ్యే వారోత్సవాలు చింతపల్లి మండలంలో ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శ్రేణులు అధిక సంఖ్యల పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నూనె రామస్వామి, పల్లా రంగారెడ్డి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, నీలా వెంకటయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రబియాబి మృతి బాధాకరం



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

డిండి : సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మైనొద్దీన్ తల్లి సీనియర్ కామ్రేడ్ ఎండీ. రబియాబి మృతి బాధాకరమని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కందుకూర్ గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు రబియాబి మృతదేహంపై మాలలు వేసి జోహార్లు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, వెంకటమరమణ, తూం బుచ్చిరెడ్డి, కనకాచారి, ప్రజా సంఘాలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

చింతపల్లి : మండల పరిధిలోని వర్కాల గ్రామానికి చెందిన పేర్ల శేఖర్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆదివారం తన పదోతరగతి మిత్రులు మృతుడి కుటుంబానికి రూ.53వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు మాట్లాడుతూ తమ తోటి స్నేహితుడు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు సాయం చేసినట్టు తెలిపారు.

నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం కల్పించాలి

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టుల్లో పద్మశాలీలకు అధిక ప్రాధాన్యం కల్పించాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెల్లా రాంబాబు, రామప్రసాద్‌లు కోరారు. ఆదివారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ కన్వీనర్ పాండు, నాయకులు కృష్ణమూర్తి, పరమేశ్, ప్రభాకర్‌రావు, లక్ష్మినారాయణ, నాగేందర్, నర్సింహ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.